


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 117 సోమవారం 28 సెప్టెంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

# శ్రీశైలం నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్







**- 300ల ముస్లిం కుటుంబాలు టిడిపిలో చేరిక**

**ఆత్మకూరు సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం**

సీఎం చంద్రబాబు, ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమంకు ఆకర్షితులై పార్టీలో చేరికలు జరుగుతున్నాయని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో వైసీపీని వీడి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో ముస్లిం నాయకులు ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ శివపురం నూర్ మహమ్మద్, ప్రముఖ బంగారు వ్యాపారవేత్త రాజమత్ మన్సూర్ వలి, మరో 300ల ముస్లిం కుటుంబాలు టిడిపిలో చేరారు. పట్టణంలో భారీ ర్యాలీతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డికి ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదరులు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధికి తాము మద్దత్తు తెలపాలనే సంకల్పంతో టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాలలకు రాజకీయ అవకాశం కల్పించాలి







**- ఎమ్మెల్సీలు, చైర్మన్లు, మేయర్ పదవులకు అవకాశం ఇవ్వాలి**
**- టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిసె.కృష్ణమ్మ కు వినతి పత్రం అందజేత**
**- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు,ఎనుముల. రాజ్ కుమార్**

**కర్నూలు సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం**

కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి కర్నూలు జిల్లాలో మాలలకు ఎమ్మెల్సీ పదవి మరియు చైర్మన్ మేయర్ లుగా అవకాశం కల్పించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఏనుముల రాజ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు ఆదివారం వినతి పత్రాలు అందజేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక ఎమ్మెల్యే మాదిగలకు, ఒక ఎమ్మెల్యే మాలలకు ఇచ్చేవారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కి జనరల్ ఎలక్షన్ లలో ఈ విషయము ప్రస్తావించగా మీరు నాకు రెండు కళ్ళలాంటివాళ్లు, మీకు అన్యాయం చేయను మీరు మాకు సపోర్ట్ చేయండి తప్పక నేను మీకు సహాయం చేస్తానని రాజకీయంగాను మాలలకు గుర్తింపు ఇస్తామని మాట ఇచ్చారు ఇప్పుడు సమయం వచ్చింది కాబట్టి మీ సహకారంతో కర్నూలు, కడప, అనంతపురం రాయలసీమ జిల్లాల్లో మాలలకు ఎమ్మెల్సీలు మరియు చైర్మన్ లు, మేయర్ పదవులు ఇస్తూ మాలల రాజకీయ భవిష్యత్తుకు సహకరిస్తారని ఒక పెద్ద ఆశతో నమ్ముతున్నామని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో మేము మీ వెంటే ఉంటామని, మీరు ఇస్తున్న ఈ సుపరిపాలనలో మమ్ములను భాగస్వామిగా చేస్తున్నందుకు మీకు ధన్యవాదాలు, తెలిపారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో రోస్టర్ పాయింట్ విధానంలో మాలలకు హస్టల్ లో తక్కువ సీట్లు ఉండటం వల్ల సీట్లు భర్తీ అవుతూ మాల విద్యార్థులు చదువుకోడానికి సీట్లు లేక తమ గ్రామంలో ఉండి చదువుకు దూరము అయ్యే పరిస్థితి వస్తుందనీ అన్నారు. కాబట్టి మీరు పెద్దమనసు చేసుకొని వచ్చే సంవత్సరంలలో మాల విద్యార్థులకు సీట్లు పెంచి, సీట్లు ఖాలిగా ఉంటే ఎస్సీ విద్యార్థులకు అవకాశం కల్పించాలనీ అన్నారు. మాదిగ విద్యార్థుల సీట్లు ఖాళీగా ఉంటే వాటిని ఎవరైనా ఎస్సి మాల విద్యార్థులు జాయిన్ అవుటకు అవకాశం కల్పించాలని వినియంతో కోరుచున్నామనీ అన్నారు. మీ సహకారం రాజకీయం గాను, ఆర్థికంగానూ, విద్యాపరంగా బలోపేతం కావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇస్తున్న చొరవకు మాల రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల రాజకుమార్, ప్రజా సంఘాల నాయకులు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మాలల ఓట్లు టిడిపి పార్టీకి దూరమయ్యే అవకాశం ఉన్నది, కాబట్టి మాలలను రాజకీయంగా ఎదుగుదలకు సహాయపడాలని కోరుతున్నామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఏనుముల రాజకుమార్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## పాములపాడు మండలంలో కురువ, కురుబ, మాదాసి సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**పాములపాడు సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం**

పాములపాడు మండల కేంద్రంలోని ఆదివారం, మల్లికార్జున ఆశ్రమం దగ్గర (పాత కురువ సంఘం) కురువ, కురుబ, మదారి కురువ/ మదాసి కురువ (రిజిస్ట్రేషన్ నెంబర్ 168/1989) జిల్లా సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తాత్కాలిక పాములపాడు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. గౌరవ అధ్యక్షులు కురువ ఎల్లయ్య,అధ్యక్షులు బండ శేఖర్, ఉపాధ్యక్షులు కె.లింగస్వామి కార్యదర్శి దండాల రఘునాథ్(చిన్న) లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్రుడు, ప్రధాన కార్యదర్శి శివ నారాయణ, ఉపాధ్యక్షులు ఆర్టీసీ నారాయణ, నియోజకవర్గం అధ్యక్షులు (పాణ్యం) శివశంకర్ మనలోని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కురువలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జిల్లా సంఘం మరియు మండల సంఘాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని జిల్లా సంఘం నాయకులు తెలియజేశారు.

## స్వామివార్ల సేవలో పీఠాధిపతులు



**శ్రీశైల దేవస్థానం సెప్టెంబర్ 27 వార్త సాక్షం**

కర్ణాటక రాష్ట్రంలో ఉడిపి క్షేత్రంలోని ద్వైత సంప్రదాయ అష్టపీఠాలలో ఒకటైన పలిమారు మఠం ప్రధాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాధీశతీర్థ స్వాముల వారు, ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ విద్యారాజేశ్వరతీర్థ స్వాములవారు ఇరువురూ ఈ రోజు శ్రీ స్వామిఅమ్మవార్లను సేవించుకున్నారు. కాగా ఈ ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతులవారికి ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి రాజగోపురం వద్దధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు ఆలయ సంప్రదాయాను సారం ఆహ్వానం పలికారు. అనంతరం పీఠాధిపతుల వారు శ్రీ స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన జరిపించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేదస్వస్తి నిర్వహించడం జరిగింది. పీఠాధిపతులవారికి, ఉత్తరాధికారివారికి దేవస్థానం తరుపున వస్త్రసమర్పణను చేయడం జరిగింది. తరువాత పీఠాధిపతులిరువురూ, అందరికీ ఆశీర్వచనాలు అందజేశారు.

## టిప్పర్ కింద పడి బాలుడు మృతి

**బనగానపల్లె, సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం**



పట్టణంలోని గుత్తి రోడ్డు లోని రాజు నగర్ సమీపంలో టిప్పర్ కిందపడి బండి కార్తీక్ రెడ్డి(7) మృతి చెందినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు ఆదివారం మండలంలోని యాగంటి పల్లె గ్రామానికి చెందిన బండి శివారెడ్డి, మనుమడు కార్తీక్ రెడ్డి ని మోటర్ సైకిల్ పై తోలుకొని బనగానపల్లెకు వచ్చారు. తిరిగి యాగంటి పల్లెకు వెళ్తుండగా రాజు నగర్ సమీపంలో మోటార్ సైకిల్ నిలిపి మాట్లాడుతుండగా టిప్పరు రివర్స్ లో వచ్చి మోటార్ సైకిల్ ను తగలడంతో బాలుడు టిప్పర్ టైర్ల కింద పడి మృతి చెందినట్లు సిఐ తెలిపారు .యాగంటి పల్లె గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర రెడ్డి, సరస్వతి ల కుమారుడు బండి కార్తీక్ రెడ్డి టిప్పర్ కింద పడి బాలుడి మృతి చెందారు. బండి శివారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# సిపిఐ మండల మాజీ కార్యదర్శి ఎర్రబాషా మృతి

**- ఘన నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి**

**బనగానపల్లె, సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బనగానపల్లె మండల మాజీ కార్యదర్శి ఎర్రబాషా గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం ఎర్ర భాష మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు,సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఎర్రబాషా భౌతికకాయానికి సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సంజీవులు, సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, ఎంఆర్పీఎస్ నాయకులు పెద్ద మునయ్య,చేతి వృత్తి దారుల సంఘం నాయకులు శివ నాగయ్య, వెంకటసుబ్బయ్య, కొత్తూరు నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రంగనాయుడు మాట్లాడుతూ ఎర్రబాషా సిపిఐలో సుదీర్ఘకాలం పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఎర్ర భాష మృతి వామపక్ష ఉద్యమానికి, సిపిఐ పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఎర్రబాషా ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

VARTHA SAKSHAMU
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# ఒంటి కాలి పై నిలబడి నిరసన తెలిపిన వీఆర్ఏలు

బనగానపల్లె, సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం

ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన వీఆర్ఏలు తెలిపారు ఆదివారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు 11వ రోజు వీఆర్ఏలు ఒంటి కాలిపై నిలబడి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. వీఆర్ఏల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏల అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులైన వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసన కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం,స్పందించకపోవడంతో, తమ సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు ఒంటికాలిపై నిలబడి నిరసన చేపట్టామని వీఆర్ఏలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన



డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు గౌస్ పీర, ఉపాధ్యక్షులు తలారి బాలుడు, తలారి సుబ్రహ్మణ్యం,కె. హరిబాబు, తలారి ప్రసాద్, తలారి శ్రీనివాసులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# క్రీడాకారులను చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహిస్తాం

– రైల్వే క్రీడాకారుడు నిమ్మి కృష్ణ యాదవ్

ఆత్మకూరు సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గ క్రీడాకారులకు అన్ని విధాలుగా చదువుతో పాటు క్రీడల్లో సహకరిస్తామని ఆత్మకూరు వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మి కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, సహకారంతో నిర్వహిస్తున్న ఆత్మకూరు స్టేడియంలో కబడ్డీ శిక్షణ తీసుకొని గోవాలో ఈనెల 28 న జరిగే వైస్సాపా యూత్ స్పోర్ట్స్ ప్రమోషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ క్రీడల్లో పాల్గొనడానికి వెళ్తున్నా క్రీడాకారులను అభినందించారు. అక్కడ జరిగే పోటీల్లో మంచి ప్రతిభ చూపించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని తెలిపారు. స్టేడియం లో క్రీడాకారులకు తమ వంతు సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. స్టేడియంలో క్రీడా కారులకు శిక్షకులచే మెలకువలు నేర్పి మంచి ఫలితాలు సాధించేలా చేస్తున్నా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లాస్తాయి నుంచి అంతర్జాతీయ స్తాయిలో పాల్గొనేలా కృషి చేస్తామన్నారు. చదువుతో పాటు



క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,కబడ్డీ శిక్షకులు సతీష్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పట్టణంలో గరీబ్ నగర్ లో చేతిపంపులకు మరమ్మతులు చేయాలి-సీపీఎం

ఆత్మకూరు సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం

వేసవి కాలం ముగిసి వర్షాకాలం ఆగిపోవడానికి వస్తున్న పట్టణంలోని మార్కెట్ యార్డ్ ట్యాంక్ నుంచి మున్సిపాలిటీ వారు వదిలే నీరు రోజు మరిచి రోజు వదులుతున్నారు. కానీ ఈ మధ్యకాలంలో రెండు రోజులకు ఒకసారి వదులుతున్నారు. కావున నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ప్రజల దాహార్తి తీర్చేందుకు గరీబ్ నగర్ లోని చేతిపంపులను వెంటనే రిపేరు చేయాలని సీపీఎంపట్టణ కార్యదర్శి ఎ.రణధీర్ పట్టణ నాయకులు సురేంద్రలు, అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గరీబ్ నగర్ శాఖ ఆధ్వర్యంలో గరీబ్ నగర్ లో చేతిపంపు చెడిపోయి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ రిపేరు కాకపోవడంతో ఐదు మంది మున్సిపల్ కమిషనర్లు



మారిన మరమ్మతుకు చేతిపంపు నోచుకోకపోవడంతో ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలతో కలిసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గతంలో ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా చాలా వార్డుల్లో ప్రజలు నీటిని కొనుగోలు చేసిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. ఈ వేసవిలో అలాంటి పరిస్థితి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారుల పై ఉందన్నారు. చాలా వార్డుల్లో చేతి పంపులు మరమ్మతులకు గురయ్యాయని, వాటికి మరమ్మతులు చేయించి వాడుకలోకి తీసుకురావాలన్నారు. కుళాయిలు లేని ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రభుత్వమే నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు ప్రజల దాహార్తి తీర్చకుండా నిర్లక్ష్యం వహిస్తే సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు ఏ.సువర్ణమ్మ, కాలనీ ప్రజలు గౌస్, ప్రభాకర్, లక్ష్మీదేవి మాల్ అండ్ బి అమీరున్ బి,తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

– కనీస వేతనం అమలుకై డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఆత్మకూరు సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం

ఆశా కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీస వేతనం అమలుకై డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో చలో ఢిల్లీ కి ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భారతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ధనుంజయ మీటింగ్ హాల్ నందు ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలన్నారు. మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశ వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లవెల్లాల పనులు చేయిస్తున్నది గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేస్తున్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేస్తున్నారు. పండగలు తుఫానులు వరదలు, పరీక్షలు ఎన్నికల సందర్భంగా కూడా టీఏ, డీఏలు చెల్లించకుండా పనిచేయిస్తున్నారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదు కార్మికులుగా గుర్తించడం లేదు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరపడం లేదు అనారోగ్యం పాలైన కుటుంబంలో ఎవరికైనా సుస్థి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశ వర్కర్ల సంఖ్యను పెంచకుండా 2000 నుండి 5వేల జనాభా వరకు



చాకిరి చేస్తున్నారు. సెలవు కావాలంటే అధికారుల దయ దక్షిణాల మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. పేద ప్రజలకు నిరంతరం సేవలందించే ఆశాల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు ఉపాధ్యాక్షులు రణధీర్, ఆశా కార్యకర్తలు శాంతి, సి. వరలక్ష్మి, అపర్ణ, సులోచన, లక్ష్మీదేవి, సామక్క, జ్యోతి, లక్ష్మి బాయి, ఇందిరమ్మ, వెంకట రమణమ్మ, సంతోషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానానికి నూతన ఏఈవోగా పదోన్నతి పొందిన హరి నాయక్

శ్రీశైల దేవస్థానం సెప్టెంబర్ 27వార్తా సాక్ష్యం

అష్టదశ శక్తి పీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో నూతన దేవస్థానం ఏ ఈ ఓ గా పదోన్నతి పొందిన హరి నాయక్ గారిని శ్రీశైల దేవస్థానం "ఈవో" శ్రీ ఏం. శ్రీనివాసరావు, మరియు ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట "రమేష్ నాయుడు". వాళ్లు ఇద్దరు కలిసి నూతన ఏ ఈ ఓ గారిని అభినందించారు. అంతేకాదు దేవస్థానంలో విధి నిర్వహణలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న పరినాయక్ అంచలంచలుగా ఎదుగుతూ, శ్రీ స్వామి అమ్మవార్ల కృపకు పాత్రుడయ్యాడు. నూతన ఏ ఈ ఓ గా బాధ్యతలు చేపడుతున్న హరి నాయక్ కు సహచర ఉద్యోగస్తులందరూ శుభాకాంక్షలు తెలియ చేశారు.



# అటవీ జంతువుల వేటగాళ్ల అరెస్ట్.

– డ్రోన్ కెమెరాకు పట్టుబడ్డ వేటగాళ్లు.




వార్త సాక్ష్యం సెప్టెంబర్ 27– వెలుగోడు:

వెలుగోడు అటవీ డివిజన్ పరిధిలో జంతువుల మాంసం తీసుకు వెళుతున్న వేటగాళ్లను శనివారం అరెస్టు చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. డ్రోన్ ద్వారా నిఘా పెట్టినప్పుడు కొత్త రామాపురం పొలాల వద్ద అటవీ పంది మాంసము తీసుకువెళ్తున్న వారిని వెలుగోడు అటవీ సిబ్బంది గుర్తించారు. కొత్త రామాపురం గ్రామానికి చెందిన చిన్నబోయిన వెంకటేశ్వర్లు, జండోత్ రవి నాయక్, వడగండ్ల రమణయ్య అను వారి నుంచి 16 కేజీల అడవి పంది మాంసము మరియు రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి, పశువైద్యాధికారి చేత తనిఖీ చేసి సాక్షుల సమక్షంలో మాంసాన్ని కాల్చివేసినట్లు చెప్పారు. అటవీ జంతువులను వేటాడటం , వాటి మాంసము దగ్గర ఉంచుకోవడం లేదా తినడము తీవ్రమైన నేరము డ్రోన్ల ద్వారా నిరంతరం నిఘా ఉంటుంది తప్పు చేసిన వారిపై కఠిన శిక్షలు తీసుకుంటామని రేంజర్ తెలిపారు. ఫారెస్ట్ గోపి అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాధవరంలో మద్యం బాటిల్స్ స్వాధీనం.

– మాధవరంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు.



వార్త సాక్ష్యం సెప్టెంబర్ 27– వెలుగోడు :

వెలుగోడు మండలంలోని మాధవరంలో ఆదివారం ఎస్సై సురేష్ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 18 క్వార్టర్ మద్యం బాటిలు స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు చెప్పారు. తర్వాత 8 బైకులు, 2 ట్రాక్టర్ రికార్డులను పరిశీలించారు. రోడ్డు భద్రతా చర్యలు, సైబర్ నేరాలపై,సీసీ కెమెరాలు ఏర్పాటు, మహిళలపై జరిగే నేరాల విచారణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం



బనగానపల్లె , సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం

మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి తిరుపతి పట్టణానికి చెందిన సిబ్బాల మురళి, ఆయన సతీమణి శ్రీలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,116/– రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు ఆదివారం అందచేశారు.

# మెగా యూత్ ఫోర్స్ కో కన్వీనర్‌గా ప్రసాద్

బనగానపల్లె, సెప్టెంబర్ 27 వార్త సాక్ష్యం



మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం "మెగా యూత్ ఫోర్స్ బనగానపల్లె నియోజకవర్గ కో కన్వీనర్ గా బనగానపల్లెకు చెందిన రాజపోగుల ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. మెగా యూత్ ఫోర్స్ వ్యవస్థాపకురాలు కొనిదెల సుస్మిత ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ మెగా యూత్ ఫోర్స్ కో కన్వీనర్ అవకాశం కల్పించిన మెగాస్టార్ చిరంజీవికి సుస్మితకు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవలను విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.